# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 106 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 18 - ఏప్రిల్ - 2025


## మోదీవి కక్ష సాధింపు చర్యలు..
## మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్




- హైదరాబాద్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- కాంగ్రెస్‌పై మోదీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు.
- సీబీఐ, ఈడీల మీద ఆధారపడే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ..

సిద్దిపేట జిల్లా : దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపణలు చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు...
# బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే పడగొడతారు

- ఎంతోమంది నియంతలకు ప్రజలు గుణపాఠం చెప్పారన్న కేటీఆర్
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో మరో ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డి విదేశాల్లో జల్సాలు చేస్తుంటే ప్రజలు ఆక్రోశిస్తారని వెల్లడి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపంద అని కేటీఆర్ విమర్శించారు.
- వారి ఆవేదన నిజమే అయితే తెలంగాణలోని ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని డిమాండ్




హైదరాబాద్ : తమకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని ఆయన అన్నారు. ఎందరో నియంతలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పూర్తికాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో మరొక ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపంద అని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని దర్శనం వెంకటయ్య అనే దళితుడిని అక్రమంగా జైలుకు పంపారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే భద్రత లేకుండా తెలంగాణలోని ఏ ఊరికైనా రావొచ్చని సవాల్ విసిరారు. ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి విదేశాల్లో విలాసయాత్రలు చేస్తుంటే ప్రజలు తప్పకుండా ఆగ్రహిస్తారని, నిందిస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక స్ఫూర్తి అవసరమని హితవు పలికారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

## తొలి రోజే రూ.1000 కోట్ల ఒప్పందం
# తెలంగాణలో పెట్టుబడులకు జపాన్?




- ఫ్యూచర్ సిటీలో రూ.1000 కోట్లతో మారుబేని కంపెనీ పెట్టుబడి
- సుమారు 30 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న సీఎం
- జపాన్‌లో మారుబెనీ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి

జపాన్ : తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ జపాన్ కంపెనీ మారుబెనీ ముందుకొచ్చింది. ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో సుమారు రూ.1000 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మరియు మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ వ్యాపారాలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మారుబెనీ కంపెనీలో సుమారు 50 వేల మంది పని చేస్తున్నారు. 30 వేల ఉద్యోగాలు : ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో జపాన్‌తో పాటు వివిధ దేశాల కంపెనీల ద్వారా దాదాపు

## హైదరాబాద్‌లో పెరగనున్న
# మెట్రో రైలు ఛార్జీలు





- తీవ్ర నష్టాల్లో హైదరాబాద్ మెట్రో రైలు
- నష్టాలను తప్పించుకునేందుకు ఎల్ అండ్ టీ సంస్థ కసరత్తులు
- ఇప్పటికే హాలీడే సేవర్ కార్డు, మెట్రో కార్డుపై 10 శాతం డిస్కౌంట్ రద్దు
- బెంగళూరులో 44 శాతం పెంచిన మెట్రో రైలు ఛార్జీలు

హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎల్ అండ్ టీ సంస్థ తీవ్ర నష్టాల్లో కూరుకుపోవడంతో ఛార్జీలను పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదివరకే బెంగళూరు మెట్రో ఛార్జీలను 44 శాతం మేర పెంచారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఛార్జీలను ఎంత పెంచాలనే అంశంపై

## గుడ్ ఫ్రైడే వేళ.
# . పాస్టర్లకు గుడ్ న్యూస్

### గౌరవ వేతనం అందిస్తామని పాస్టర్లకు ఆయన హామీ ఇచ్చారు.

- పాస్టర్లకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు.
- వారికి ప్రతి నెల రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించింది
- ఈ ఏడు నెలల కాలానికిగాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది.
- గత జగన్ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పలు పథకాల రూపంలో ప్రజలకు లబ్ది చేకూర్చింది.




- ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకొంటూ వస్తున్న సంగతి

## స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతాం
# హోంమంత్రి అనిత

- పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే
- 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటున్నారని తెలిపిన హోంమంత్రి అనిత
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం




అమరావతి : ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని, ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటున్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటున్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని హోంమంత్రి అనిత వివరించారు. ఒక హోంమంత్రిగా ఉన్నప్పటికీ తన బిడ్డలకు కూడా ట్యూషన్?కి వెళ్లిన సమయంలో లైవ్ లొకేషన్ పెట్టమని చెబుతున్నానని అనిత తెలిపారు. అలాంటి పరిస్థితులు సమాజంలో నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## అమరావతికి
# వస్తున్న మోదీ...




- అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల
- ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శ
- హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్న

అమరావతి : ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు.

## మా కూటమి ప్రభుత్వానికి
# సహకరించండి

### బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు

- మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం
- రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురుచూస్తున్నారని వెల్లడి
- రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు అండగా ఉండాలని విజ్ఞప్తి
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు.




అమరావతి : ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా

## మోదీ అమరావతి సభకు 5 లక్షల మంది
# ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారు

- ★ అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారు
- ★ 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులు ప్రారంభం
- ★ ప్రజలు తదితరులెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉందని సీఎస్ స్పష్టం




అమరావతి : రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభానికి మే 2 తేదీన ప్రధాని మోదీ రానున్న విషయం తెలిసిందే. పీఎం పర్యటనపై సీఎస్ కె. విజయానంద్ సమీక్ష నిర్వహించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ప్రధాని సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదిక వద్ద 50 వేల మంది కూర్చునేలా, లక్ష మంది రోడ్ల వెంబడి నిలబడి ప్రధానికి స్వాగతం పలికేందుకు, అలాగే మిగతా వారు వివిధ ప్రాంతాల్లో ఉండి వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్: అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది. మే 2న సాయంత్రం 4 గంటలకు

## స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతాం : హోంమంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ అలవాటు చేసుకోవాలన్నారు. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలన్నారు. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుందని, జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్న ఆమె యువకులు ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హోంమంత్రి అనిత రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరినీ హౌస్ అరెస్ట్ చేయలేదని తేల్చిచెప్పారు. తిరుపతిలోనూ ఎవరిని నిర్బంధించలేదన్నారు. గతంలో జగన్ ఏ కార్యక్రమానికి వచ్చినా ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్టు చేసేవారని ఇప్పుడు ఆ పరిస్థితులు ఎక్కడా లేవన్నారు.

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి: బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు

మొదటి పేజి తరువాయి

నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు.. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

## హైదరాబాద్‌లో పెరగనున్న మెట్రో రైలు ఛార్జీలు

మొదటి పేజి తరువాయి

ఎల్ అండ్ టీ కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగానే హాలీడే సేవర్ కార్డు, మెట్రో కార్డుపై లభించే 10 శాతం డిస్కౌంట్‌ను తొలగించింది. మెట్రో రైలు ప్రాజెక్టు కారణంగా ఎల్ అండ్ టీ సంస్థ భారీ నష్టాలను ఎదుర్కొంటోంది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం సుమారు రూ.6,500 కోట్ల నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఛార్జీల పెంపుదల కోసం ఎల్ అండ్ టీ గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అయితే, పలు కారణాల వల్ల ప్రభుత్వం ఆ ప్రతిపాదనకు అంగీకరించలేదు.

## మోదీవి కక్ష సాధింపు చర్యలు.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

మొదటి పేజి తరువాయి

ఇవాళ(గురువారం) హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### ఈడీ కార్యాలయం ఎదుట టీ కాంగ్రెస్ ధర్నా

హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట ఇవాళ(గురువారం) తెలంగాణ కాంగ్రెస్ ధర్నా నిర్వహించనుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. నిన్న దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అందుబాటులో లేకపోవడంతో ఈ రోజుకు టీ కాంగ్రెస్ ధర్నాను వాయిదా వేసింది. ఇవాళ ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం ఎదుట టీ కాంగ్రెస్ ధర్నా చేపట్టనుంది.


## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు... బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే పడగొడతారు

మొదటి పేజి తరువాయి

ఈ కుంభకోణం వెలుగులోకి రావాలంటే ఆర్బీఐ కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. సీబీసీ, సీబీఐ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదనను తాను విన్నానని, వారి ఆవేదన నిజమే అయితే తెలంగాణలోని ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేసినప్పుడు, తాను విధానపరమైన నిర్ణయం తీసుకున్నానని స్పష్టంగా చెప్పానని, కానీ అధికారులను బలిపశువులను చేయలేదని అన్నారు. ఈ విషయంలో విధానపరమైన నిర్ణయానికి బాధ్యత తనదేనని అన్నారు. మంచి జరిగితే తనది, చెడు జరిగితే అధికారులది అని చెప్పే సంస్కృతి తనకు లేదని అన్నారు. హెచ్‌సీయూ భూవివాదంపై రేవంత్ రెడ్డి కూడా అదే విధంగా స్పందించాలని కోరారు. తనది కాని భూమిని తాకట్టు పెట్టి టీజీఐఐసీ రుణం తీసుకోవడం తప్పు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అధికారులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గుడ్ ఫ్రైడే వేళ.. పాస్టర్లకు గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి



అమరావతి, ఏప్రిల్ 17: మరికొన్ని గంటల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో పాస్టర్లకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు ﾞ ం ో ం వా ో ం నిర్ణయించారు దీంతో 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం విడుదల చేసేందుకు సీఎం చంద్రబాబు గరీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024, మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు. ఈ ఏడు నెలల కాలానికిగాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35, 000 చొప్పున లబ్ది చేకూరనుంది. 2023 జనవరిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే.. గౌరవ వేతనం అందిస్తామని పాస్టర్లకు ఆయన హామీ ఇచ్చారు. ఆ క్రమంలో అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది. 2024 మే, జూన్ మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి బరిలో నిలిచాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ ఓటరు ఈ కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకొంటు వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పలు హామీలను అమలు చేసింది. మరికొన్ని హామీలు అమలు చేయాల్సి ఉంది. మరోవైపు.. గత జగన్ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పలు పథకాల రూపంలో ప్రజలకు లబ్ది చేకూర్చింది. దీంతో ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. దీంతో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు.. అమల్లో కొంత ఆలస్యం అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే పలు పథకాలను సీఎం చంద్రబాబు ప్రారంభించి అమలు చేస్తూ వస్తున్న విషయం విధితమే.

## మోదీ అమరావతి సభకు 5 లక్షల మంది

# ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారు

మొదటి పేజి తరువాయి



రాజధాని పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక బహిరంగసభ వేదికను ప్రభుత్వం ఎంపిక చేసింది. అక్కణ్నుంచే పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని నిర్వహించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించామని, ఆయా రహదార్లలో ఎక్కడా ట్రాఫిక్? సమస్య కలగకుండా తగిన తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ విజయానంద్ అన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. వేసవి దృష్ట్యా ప్రధాని పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉందని సీఎస్ స్పష్టం చేశారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పీఎం మోదీ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సచివాలయం వెనుక 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన వేదికను తూర్పు అభిముఖంగా ఉండేలా రెడీ చేస్తున్నారు. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయనున్నారు. ఈ నెల 28వ తేదీ నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలు కేటాయించారు. ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు: ప్రధానితో పాటు ఇతర ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు అవసరమని అధికారులు భావిస్తున్నారు. సచివాలయం ఎదుట ముఖ్యమంత్రి ఉపయోగించే మూడు హెలీప్యాడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరొకటి రెడీ చేయాలని నిర్ణయించారు. రైతుల లే ఔట్‌లో నాలుగో హెలీప్యాడ్ రెడీ చేయాలని నిర్ణయించారు. సభకు వచ్చేవారి కోసం 40 ఎకరాల్లో టెంట్లు వేయనున్నారు. ఎకరాకు 6 వేలు చొప్పున మొత్తం 2.40 లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. హెలీప్యాడ్ నుంచి వేదిక వరకు ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి ప్రధాని మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు. సచివాలయం ఎదుట ఉన్న హెలీప్యాడ్లు, సభాప్రాంగణాన్ని ఇప్పటికే అధికారులు పరిశీలించారు. రహదారి మార్గంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు తీగలను, చెట్లను వేరే చోటుకు మార్చనున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చుట్టూ ఉన్న రాజధాని రహదారులను తాత్కాలికంగా సిద్ధం చేయనున్నారు.

# అమరావతికి వస్తున్న మోదీ...

మొదటి పేజి తరువాయి




ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి 1 మోదీ, 2 చంద్రబాబు, 3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## తొలి రోజే రూ.1000 కోట్ల ఒప్పందం తెలంగాణలో పెట్టుబడులకు జపాన్?



రూ.5 వేల కోట్ల పెట్టుబడులు రావచ్చనే అంచనా ఉంది. ఫ్యూచర్‌సిటీలో మొదటి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ ముందుకు రావడం సంతోషకరమన్న సీఎం రేవంత్‌రెడ్డి, దీనివల్ల సుమారు 30 వేల ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. మారుబెనీ కంపెనీ దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్?ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుపై లెటర్ ఆఫ్ ఇంటెంట్?పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. జపాన్ పరిశ్రమలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ : మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెట్టనుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సుమారు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. తమ స్వస్థలంగానే : తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని, మారుబేని కంపెనీకి ప్రభుత్వం తరపున తగిన మద్దతు ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. భారత్‌తో జపాన్‌కు అనేక ఏళ్లుగా స్నేహ సంబంధాలు ఉన్నందున పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని సీఎం అన్నారు. తెలంగాణను, హైదరాబాద్?ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న విధానాలను మారుబేని నెక్ట్స్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అధికారి దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించిన ఆయన, రాష్ట్రంలోని అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉంటామన్నారు.

## ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.





స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం. జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకునే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించాం. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. అలాగే తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం. పస్తుతం జీఎస్డీపీ రూ. 18.25 లక్షల కోట్లు ఉండగా... 2028-29 నాటికి రూ. 29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది. 2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31 శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది. 2023-24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26 శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతం ఉంటే, భారతదేశంలో 54 శాతం, తెలంగాణలో 67 శాతం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది. దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాలతో పోల్చుకుంటే జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల శాతం ఏపీలో తక్కువగా ఉంది. ఏపీలో 6.48 శాతం ఉంటే, తెలంగాణలో 9.51 శాతం, కేరళలో 8.49 శాతం, మహారాష్ట్రలో 7.93 శాతంగా ఉంది. విభజనతో నష్టం-పంపకాలు పెండింగ్.. విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. రాష్ట్రం విడిపోయే నాటికి 2014-15లో ఏపీ తలసరి ఆదాయం రూ. 93,903 ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉండేది. మొదటి ఐదేళ్ల మా పాలనలో ఏపీలో తలసరి ఆదాయం 13.21 శాతం పెరిగి 2019కి రూ. 1,54,031కు చేరుకుంది. అదే కాలానికి తెలంగాణలో 13.37 శాతం పెరిగి రూ. 2,09,848 అయింది. 2019-24 మధ్య ఏపీలో తలసరి ఆదాయ వృద్ధి 9.18 శాతానికి పడిపోయింది. తెలంగాణలో మాత్రం 11.45 శాతం నమోదైంది. దీంతో 2023-24లో ఏపీ తలసరి ఆదాయం రూ. 2,37,951, తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,56,56 నమోదైంది. ఇలా రాష్ట్ర విభజన, గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా తలసరి ఆదాయంలో తెలంగాణకు, ఏపీకి వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. దక్షిణ భారత రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయమే అత్యంత తక్కువ. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, ఆదాయ వృద్ధిపై దృష్టి పెట్టకపోవడం రాష్ట్రానికి భారీగా నష్టం కలిగించింది. రెవెన్యూ వ్యయంపై ఎలాంటి నియంత్రణ లేదు. 2024లో అధికారం చేపట్టేనాటికి మొత్తం రుణాలు రూ.9.74 లక్షల కోట్లకు ఉంది. దీనికి తోడు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు ఉన్నాయి. మూలధన వ్యయం కూడా 2014-19లో 2.01 శాతం నుంచి 2019-24కి 1.38 శాతానికి తగ్గింది. 2024లో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం మిగిల్చిన రూ. 24,811 కోట్ల బకాయిలు చెల్లించాల్సి వచ్చింది. కేంద్ర ప్రాయోజిక పథకాలకు సంబంధించిన బకాయిలు రూ. 13,085 కోట్లు తీర్చాం. మూలధన వ్యయానికి సంబంధించి రూ. 13,314 కోట్లు చెల్లించాం. స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు రూ. 3,339 కోట్లు ఖర్చు చేశాం. అమరావతి, పోలవరం, ఇండస్ట్రియల్ హబ్, పోర్టుల నిర్మాణం కోసం నిధులు భారీగా ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం. స్వర్ణాంధ్ర విజన్ - 2047 సాకారం కావాలంటే వృద్ధి రేటు 15 శాతం ఉంటేనే సాధ్యమవుతుంది. 15 శాతం తగ్గకుండా వృద్ధి నమోదు చేయగలిగితే జీఎస్డీపీ రూ. 347 లక్షల కోట్లకు చేరుతుంది. తలసరి ఆదాయం రూ. 58,14,916కు పెరుగుతుంది. అదే 12.50 శాతం వృద్ధి నమోదైతే జీఎస్డీపీ రూ. 214 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ. 35,85,473 అవుతుంది. రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు కేటాయించేటప్పుడు 70 శాతం వెయిటేజీ జనాభాకు, 20 శాతం వెయిటేజీ వ్యవసాయం, అనుబంధ రంగాలకు 10 శాతం వెయిటేజీ ప్రాంతానికి ఇవ్వాలని ప్రతిపాదన. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు రూ.69,897 కోట్ల నిధులు అవసరం కాగా, రూ.7,381 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో రూ.62,516 కోట్ల నిధులు కావాల్సి ఉంది. పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల కోసం రూ. 19,871 కోట్ల గ్రాంట్లు అవసరం అవుతుంది. అలాగే 2026-2031 మధ్య కాలానికి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ. 16,181 కోట్లు కావాల్సి ఉంది. ఎనర్జీకి రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాం. 2030 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం. దీనికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉంది. 7.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని సీఎం చంద్రబాబు 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్, సభ్యులకు వివరించారు.

# కియాలో 900 కారు ఇంజిన్‌ల చోరీ కేసులో పురోగతి.. 9 మంది అరెస్ట్

శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ మండలంలోని యర్రమంచి పంచాయతీ పరిధిలో ఉన్న కియా పరిశ్రమలో సుమారు 900 కార్ల ఇంజిన్లు మాయమయ్యాయి. దీనిపై కియా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తుంది. అన్ని కోణాల్లో విచారిస్తున్న సిట్ బృందం.. తమిళనాడులో 9మందిని అరెస్ట్ చేసింది. వారు సంస్థలో పనిచేస్తున్నవారా..? మాజీ ఉద్యోగులా లేదా బయటివారా అన్నది పోలీసులు నిర్ధారించాల్సి ఉంది. కియా కార్ల ఇంజిన్లు విదేశాల నుంచి చెన్నై పోర్టుకు చేరుకుంటాయి. పోర్ట్ నుంచి కంటైనర్ల ద్వారా ఏపీలోని కియా పరిశ్రమకు చేరుకుంటాయి. దారి మధ్యలో మాయం చేశారా?. ఇన్వాయిస్‌లో తేడాలు చూపి.. పోర్టు నుంచి ఇంజిన్లు తప్పించారా అన్న అంశాలపై కూడా క్లారిటీ రావాలి. పెనుకొండ మండలం యర్రమంచి పంచాయతీ పరిధిలో ఉన్న కియా కార్ల పరిశ్రమలో సుమారు 900 ఇంజిన్లు మాయమయ్యాయి. కియాలో జరిగిన ఈ భారీచోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మార్చి 19న పోలీసులకు ఫిర్యాదు చేసింది కియా యాజమాన్యం. కియా ప్రతినిధులు అధికారికంగా ఫిర్యాదు చేశాకే ఎంక్వయిరీ స్టార్ట్‌చేశారు పోలీసులు. వాటిని ఎక్కడికి తరలించి ఎలా సొమ్ముచేసుకుని ఉంటారనేది మరో అంతుపట్టని రహస్యం. తాజాగా ఈ కేసులో 9 మంది అరెస్ట్ కావడంతో.. త్వరలో చిక్కుముడి వీడే అవకాశం కనిపిస్తోంది.

# ఘనంగా కందుకూరి వీరేశలింగం పంతుల 177వ,జయంతి వేడుకలు ,తెలుగు నాటక రంగస్థల వారోత్సవ వేడుకలు.



పామిడి:మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయంలో ఆసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం.దేవరాజు ఆధ్వర్యంలో బుధవారం తెలుగు నాటక రంగస్థల 177వ,వారోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు పూజ కృష్ణారావు దేవరాజు మాట్లాడుతూ 1848 సంవత్సరములో ఏప్రిల్ 16న కందుకూరి వీరేశలింగం పంతులు జన్మించాడని, 1880లో ఆయన రత్నావళి అను నాటకాన్ని రచించి రంగస్థలంపై ప్రదర్శించారన్నారు. ఆయన జన్మదినమును పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థముగా ప్రభుత్వం ఈదినంను తెలుగు నాటక రంగస్థల దినోత్సవం గా ప్రకటించిందన్నారు. అనాటి నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాలు ప్రతి ఏటా ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగస్థల దినోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. ఈరోజు ఉభయ తెలుగు రాష్ట్రాలలో వేలాది ప్రాంతాలలో నాటక ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు.ఈ సందర్భంగా ప్రాధాన్యత గల కళాకారులకు సన్మానాలు చేశారు. అందులో భాగంగా 40 ఏళ్లు కళాకారునిగా 1034 ప్రదర్శనలు ఇచ్చిన వ్యక్తిగా,30 ఏళ్లుగా సీనియర్ పాత్రికేయుని వృత్తిని అలంభిస్తున్న పుంజా కృష్ణారావుకు ఘనంగా సన్మానం చేశారు. అలాగే మరొక సీనియర్ కళాకారుడు కొప్పులకొండ బెస్త ఓబులేషుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాజు పుంజా.కృష్ణారావు, రత్న రాజ్, బెస్త సుబ్రమణ్యం, బెస్త చిన్నఓబులేసు నాగార్జున నారాయణ,చెన్నప్ప నారాయణరెడ్డి హనుమంతురెడ్డి చెన్నయ్య చిదంబరయ్య జనసేన నేత రైస్ మిల్ శర్మాష్ పార్థసారథిరెడ్డి కళాకారులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



నంద్యాల జిల్లా డోన్ : విద్యార్థి దశలోనే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలి డోన్ పట్టణంలోని వేంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని మాపక సేవల శాఖ తరపున డోన్ అగ్నిమాపక కేంద్రము వారు అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా నాల్గవ దినము డోన్ పట్టణం నందు ఉన్న వేంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్కు వెళ్లి అక్కడ పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు యాజమాన్యం వారికి స్కూల్ యందు అగ్నిప్రమాదము జరిగినపుడు ఒకరినొకరు త్రోచుకోకుండా ఒకరి వెనుక ఒకరు మెట్ల మార్గము నుండి సురక్షితమైన ప్రదేశము ( ప్రార్థన మందిరము ) నకు చేరవలెనని మరియు మెట్లు,తలుపుల దగ్గర ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలి అని వారికి చెప్పడమైనది. పరిసరాలను ఎల్లపుడూ పరిశుభ్రముగా ఉంచుకోవలేనని, స్కూల్ యందు అగ్ని ప్రమాదాలను అరికట్టడానికి సరిపడే నీటిని సిద్ధంగా ఉంచు కోవలేనని వారికి తెల్పడమైనది మరియు వేసవి కాలములో పిల్లలు ఈతకి వెళ్ళినపుడు లైఫ్ బాయ్స్ , లైఫ్ జాకెట్స్ తీసుకొని వెల్లవలేనని తెల్పడమైనది అలాగే ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినపుడు వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయవలెనని, వేసవి కాలములో విహార యాత్రలకు వెళ్లేటప్పుడు ఇంటి యందు ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయవలెనని, ఎలక్ట్రికల్ వైర్లను మార్కు కలిగిన వాటిని మాత్రమె ఉపయోగించాలని ఆయన తెలిపారు,ముఖ్యంగా విద్యార్థి దశ నుండే అగ్ని ప్రమాదాల రకాలు మరియు వాటిని ఆర్పుటకు ఉపయోగించాల్సిన పరికరాల మీద అవగాహన పెంచుకోవడం మంచి పరిణామం అని డోన్ అగ్ని మాపక కేంద్రాధికారి రంగస్వామి గౌడ్ అన్నారు. అనంతరం వారికి కరపత్రాలు పంపిణి చేయడము జరిగినది. ఈ కార్యక్రమము యందు డోన్ అగ్నిమాపక కేంద్రాధికారి యం. రంగస్వామి గౌడ్, వేంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంటు రమేష్ మరియు కుల్లాయప్ప రెడ్డి గారు మరియు సిబ్బంది రంగస్వామి, ప్రభాకర్, రాజశేఖర్, రవీంద్రనాథ్, చంద్ర శేఖర్ పాల్గోనడమైనది.

# మహిళా హత్య కేసును చేదించిన రూరల్ పోలీసులు. ఇద్దరు అరెస్ట్..



ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల పరిధిలోని రేగాటిపల్లి వద్ద మార్చి నెల 16న జరిగిన అక్కమ్మ హత్య కేసును రూరల్ పోలీసులు ఒక్క నెలలో నే కేసు చేదించారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్లో నిందితుల అరెస్టు వివరాలను సీఐ ప్రభాకర్ వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 16న ధర్మవరం కళాజ్యోతి కూడలి వద్ద ఉన్న అక్కమను ఆటో డ్రైవర్లు శిక్షావలి లోకేంద్ర ఆటోలో ఎక్కించుకొని రేగాటిపల్లి పొలాల్లోకి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ అక్కమ్మకు లోకేంద్రకు గొడవ కొనసాగిందని తెలిపారు. తదుపరి శిక్షావలి సహాయంతో అక్కమ్మ తలపై రాయితో బలంగా కొట్టడం జరిగిందన్నారు. తదుపరి తెరవద్ద ఉన్న చాకుతో గొంతు కోసి హతమార్చడం జరిగిందని తెలిపారు. నిందితులైన ధర్మవరం ఎల్ – 2 కాలనీకి చెందిన తలారి లోకేంద్ర, శాంతినగర్ వాసి శిక్షావలిని మండలంలోని సీతారామ పల్లి జాతీయ రహదారి వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వీరి ఇద్దరినీ అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. మహిళా హత్య కేసును త్వరితగతిన ఛేదించినందుకు కృషి చేసిన సీఐ ప్రభాకర్, ఎస్ఐ. శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ శత్రు నాయక్, రామాంజనేయులు, కానిస్టేబుల్ బాబాజాన్, రాజప్ప, షాకీర్, అనిల్ కుమార్, రాజేంద్ర, బాలకృష్ణ పోలీసులను జిల్లా ఎస్పీ రత్న డిఎస్పి హేమంత్ కుమార్, అభినందించారు.

# ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం



నంద్యాల జిల్లా డోన్ : డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న కీలక నిర్ణయం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞత తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అంతే కాకుండా చంద్రబాబు నాయుడు శాసన పరిపక్వత, అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న నాయకత్వం మరోసారి రుజువైందని తెలిపారు. ఇది రాష్ట్రానికి మంచినీతి పరిపాలనకు నిదర్శనమని కొనియాడారు. అలాగే, ఈ గొప్ప నిర్ణయానికి కీలకంగా మద్దతు ఇచ్చిన డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చిత్రపటానికీ ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు హర్షోత్సాహాలతో పాల్గొని తమ కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్యవివాహాలు చెయ్యడం చట్టరీత్య నేరం- మున్సిపల్ కమిషనర్. ప్రసాద్ గౌడ్







నంద్యాల జిల్లా డోన్ :డోన్ మున్సిపల్ కార్యాలయం లో గురువారం జరిగిన సమావేశం లొ పలువురు మాట్లాడుతు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అందుకు ప్రోత్సహించిన వారు కూడా బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం రూల్స్ 2023 ప్రకారం శిక్షార్హులని డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. గురువారం పట్టణంలో డోన్ మున్సిపల్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ స్థాయి బాల్య వివాహాల నిర్మూలనపై సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, వార్డ్ ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, %జణూూ%, సూపర్వైజర్లు మరియు వార్డు రెవెన్యూ సెక్రెటరీల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని అంతలోపు పెళ్లి చేస్తే దాన్ని బాల్య వివాహముగా పరిగణించబడుతుందని అన్నారు. 18 సంవత్సరాలు లోపు వివాహం చేయడం వలన గర్భ సమయం లో చాలా సమస్యలు వస్తాయన్నారు . నిరక్షరాసులైన మహిళలకు అలాగే 8 నుండి 10వ తరగతి మధ్య చదువు ఆపేసిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు . వేసవి సెలవులలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. మహిళా పోలీసులు, మెప్మా నుంచి ఆర్పీలు వీఆర్వో ,అంగన్వాడి ,ఆశా వర్కర్లు స్కూల్ టీచర్లు ప్రతి ఒక్కరు బాల్యమైన నిషేధ చట్టం గురించి అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. పట్టణంలో వార్డు స్థాయి బాల్య వివాహాల నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలను తప్పకుండా ఏర్పాటుచేసి ప్రతినెల వాటిని నిర్వహించి బాల్యవివాహాలు లేని పట్టణంగా చేయాల్సిన బాధ్యత అందరి అధికారులపై ఉందని తెలిపారు. బాల బాలికల వయస్సు నిర్ధారణ వారి యొక్క జనన ధ్రువపత్రం లేదా స్కూల్ సర్టిఫికెట్ ద్వారానే పరిగణింపబడుతుందని, ఆధార్ కార్డులో ఉన్న వయసుని పరిగణించకూడదని తెలిపారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి బాలల సంరక్షణ అధికారి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులకు బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 రూల్స్ 2023 ను ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ప్రతి వార్డు లో చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీనీ ప్రతినెల 1వ శుక్రవారం మరియు మూడవ శుక్రవారం వార్డ్ లలో మహిళా సంరక్షణ కార్యదర్శి నిర్వహించాలని తెలిపారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి , పోలీస్ హెల్ప్ లైన్100 కి, ఉమెన్ హెల్ప్ లైన్181 నంబర్లకు కాల్ చేసి చెప్పవచ్చు అన్నారు. చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. బాల్య వివాహాలను చేసిన, ప్రోత్సహించిన, హాజరైన వారిపై చట్టరీత్య శిక్షలు ఉంటాయని , లక్ష రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు ఫోక్సో చట్టం వర్తిస్తుందని తెలిపారు. అలాగే పిల్లలని చెత్తకుప్పలో గాని, ఎక్కడైనా చిన్న పిల్లలను పారేసిన అటువంటి పిల్లలను మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నడపబడుతున్నటువంటి ప్రత్యేక దత్తత కేంద్రంలో ఉంచి ప్రభుత్వ సమస్త నిబంధన ప్రకారము పిల్లలను మంచి కుటుంబానికి దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ఒక ప్రణాళిక ద్వారా ముందడుగు వెయ్యాలని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా బాలికల చదువుకు కృషి చేయాలని తెలిపారు. కిషోర్ బాలికలతో గ్రూపులను తయారుచేసి బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలపై అవగాహనను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇంతియాజ్ భాష మాట్లాడుతూ పోలీస్ శాఖ కూడా ప్రజలలో బాల్య వివాహాలు జరగకుండా చైతన్యం తీసుకొస్తున్నామని అలాగే మహిళా సంరక్షణ కార్యదర్శులు వార్డు స్థాయిలలో సమావేశాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు అలాగే బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా చాలా వరకు బాల్య వివాహాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పద్మ, పరమేశ్వరీలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ రామనాథ రావు



నంద్యాల జిల్లా ప్యాపిలి : డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. రామనాథ రావు గురువారం నాడు ప్యాపిలి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి కీటకజనీత వ్యాదులైన మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వాటి ఇన్సిడేన్స్ గురించి వైద్యాధికారి డాక్టర్. వాణిశ్రీ వివరాలను అడిగి,మలేరియా నివారణకు జనాభా లో 10% రక్తపుతలను సేకరించి పరీక్షలు నిర్వహించి, మందులు కొరత లేకుండా చూసుకొని చికిత్స అందించాలని ఆదేశించారు. అనంతరం సచివాలయం ఏ ఎన్ ఎం లు రక్తపుతల రిజిస్టర్లు,టెక్నీషియన్ రికార్డలను తనిఖీ చేసి ఏప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలెనని, అన్నీ ఆరోగ్య కార్యక్రమములను క్షేత్ర స్థాయి అమలు పరచాలని అదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్వాలిటీ అసురన్స్ కోర్దినేటర్ లక్ష్మణ్, సబ్ యూనిట్ అధికారి రాజశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# భారతరత్న పురస్కారగ్రహిత అధ్యాపకులు సర్వే పల్లి రాధాకృష్ణన్ పుణ్య తిధి



నంద్యాల జిల్లా: విద్య రంగానికి ఎనలేని సేవలు అందించిన భారతదేశ మొదటి ఉప రాష్ట్ర పతి డా సర్వే పల్లి రాధాకృష్ణన్ 1888సెప్టెంబర్ 5వారు జన్మిచారు, వారి జన్మదినం నాడు ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటాము, వారు ఉత్తమఉపాద్యాలు గా, రాజనీతి వేత్తగా, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దిన ఘనత వారికి దక్కింది,1975ఏప్రిల్ 17వారు స్వర్గస్తులయ్యారు, నేడు వారి పుణ్యాతిది సందర్భంగా వారికీ డోన్ పట్టణం లో 25వార్డ్ నందు వారి చిత్ర పటానికి బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అక్షరాస్యతను పెంచడం వారి సేవలు ఎనలేనివి అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఆంధ్రప్రదేశ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త కాపు హేమసుందర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, ఓబీసీ జిల్లా నాయకులు నాగార్జున, డోన్ మండలమాజీ అధ్యక్షులు పోలా వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ఇంచార్జి ఆరబోలు వీరేష్ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# డోన్ మండల విద్యాధికారి ప్రభాకర్ వినతి పత్రం : బిఎస్ఎఫ్

## ఉచిత విద్యా హక్కు చట్టం 2009 ద్వారా ఒకటవ తరగతి కి ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి బిఎస్ఎఫ్ డిమాండ్

నంద్యాల జిల్లా:డోన్ : డోన్ పట్టణంలోని బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్



మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రభుత్వం ఉచిత విద్య హక్కు చట్టం 2009 12(1) సి ప్రకారం రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కూడా ఉన్నతమైన పొందాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్ని కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్ట ప్రకారం 25% ఉచిత విద్యను అందించాలని తప్పనిసరిగా అమలు చేసినప్పటికీ కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు కచ్చితంగా కట్టాలని ఒత్తిడి చేస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకొని హక్కులను నిబంధనలను పాటించకుండా ధిక్కరించిన స్కూల్లో ను సీజ్ చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్ డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉచిత ప్రవేశం పొందిన విద్యార్థుల ను మిగతా విద్యార్థులకు దూరంగా కూర్చోబెట్టి చదువులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై విద్యాధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోని పక్షంలో సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్లకు విద్యకు చట్టంపై ఆర్టిఈ ప్రకారం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఉచిత విద్య పొందిన ప్రతి విద్యార్థి నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయరాదని వాళ్ళకి ఇప్పటికే తెలియజేశామని అలా ఏమైనా జరిగినచో మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఆ స్కూలపై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచపోగుల సుదర్శన్, అబ్రహం, రాజు పాల్గొన్నారు

# బిజెపి తీర్థం పుచ్చుకున్న ధర్మవరం రూరల్ బీసీ సామాజిక వర్గ నాయకులు

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరంలో చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపీలో చేరుతున్న నాయకులు.



ధర్మవరం ఏప్రిల్ 17 : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలం దర్శినమాల గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు ఎం.ధనుంజయ, ఎం.నరేష్ మరియు నడిమిగడ్డ పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్, బాల సూర్యనారాయణ, ఆదినారాయణ, హోరి, అంకె నారాయణ, రామాంజి గార్లు వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు, అంబటి సతీష్ మరియు రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ అభివృద్ధిని చూసి, అందులో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో బీసీ సామాజిక వర్గ నాయకులు ఎం.ధనుంజయ, ఎం.నరేష్ మరియు నడిమిగడ్డ పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్, బాల సూర్యనారాయణ, ఆదినారాయణ, హోరి, అంకె నారాయణ, రామాంజి గార్లు వారి అనుచర వర్గంతో కలిసి బీజేపీలో చేరారు అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి, అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది, ప్రజల కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి బీజేపీలో గౌరవస్థానం ఉంటుంది” అని అన్నారు. మరియు రానున్న రోజుల్లో మరింత మంది బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని కూడా హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మవరం రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, అంబటి సతీష్, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఏకిల లక్ష్మీనారాయణ, నేలకోట రాము, జూటూర్ వెంకటేష్, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, పోతుకుంట రాజు, గొట్లూర్ అనిల్, ఓం ప్రకాష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత కిసాన్ మహాసభల ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు:-



శింగనమల,: నాగపట్నం (తమిళనాడు) అఖిలభారత కిసాన్ సమాఖ్య 30వ మహాసభల ముగింపు సందర్భంగా నాగపట్నం నగరంలోని మహల్ వేదికగా ఓ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా,రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సంతోష్ కుమార్, జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ రాజన్,క్షీరసాగర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి వచ్చిన రాష్ట్ర రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,జిల్లా అధ్యక్షులు దఫేదార్,చిన్నప్ప యాదవ్ తదితర నాయకులు ప్రముఖులతో సమావేశ మయ్యారు.రైతు సమస్యల పరిష్కారం,ఉద్యమాల వ్యూహాలు,రాష్ట్ర స్థాయి ప్రణాళికలపై చర్చలు జరిగినట్లు వర్గాలు తెలిపారు.

# నార్పల బస్టాండ్ వద్ద శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్రాగునీటి ఫ్రిజ్ ప్రారంభం:-

15 ఏళ్లుగా సేవల పథంలో ముందుండే ట్రస్ట్.!

వేదపండితుల ఆశీస్సులతో ట్రస్ట్ అధ్యక్షులు మెల్లంపూటి సూర్యప్రకాశ్ చేతుల మీదుగా చల్లటి తాగునిటీ ఫ్రిజ్ ప్రారంభం.!



శింగనమల,: శింగనమల నియోజకవర్గం, నార్పలలో నిత్యం వేల మంది బస్సు సెల్టర్ లేక వేలాది మంది వేసవి వేడిలో ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తన సేవా దృకృథాన్ని చాటుకుంది.ట్రస్ట్ చైర్మన్ బొందలవాడ శివకృష్ణచౌదరి నాయకత్వంలో గురువారం నార్పల బస్టాండ్ వద్ద చల్లని త్రాగునీటి ఫ్రిజ్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వేద పండితుల చేత పూజా కార్యక్రమం నిర్వహించి,ట్రస్ట్ గౌరవాధ్యక్షులు మెల్లంపూటి సూర్యప్రకాశ్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సూర్యప్రకాశ్, “ట్రస్ట్ గత 15 సంవత్సరాలుగా విద్య, వైద్యం,ఆహారం వంటి అనేక రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.గత రెండేళ్లుగా నార్పల బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన ఫ్రిజ్ ద్వారా ప్రతి రోజు వేలాది మంది ప్రయాణికులకు చల్లటి మంచినీరు అందిస్తూ మానవతా విలువలను నిలబెడుతున్నాం,”అని చెప్పారు.భవిష్యత్‌లో మరిన్ని ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం ఫ్రిజ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్,రంగాపురం సర్పంచ్ కుళ్లాయప్ప,సామాజిక సేవకులు లగినేని నాగరాజు, బాబా ఫకృద్దీన్,వెంకట నారాయణ,ఇండ్ల రంగనాథ్, శివప్రసాద్,పెద్దన్న,బాబావలి, సూరి,షబ్బీర్,రమేష్,దిలీప్, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా నీ సహాయులకు వస్త్రాలు పంపిణీ



నంద్యాల జిల్లా డోన్ : నీసహాయులకు నూతన వస్త్రములులి డోన్ రైల్వే స్టేషన్ లో ఉంటున్న అభాగ్యులకు డోన్ పట్నానికి చెందిన ఈడిగ ధనంజయ ఈడిగ లావణ్య దంపతుల కుమారుడు ఈడిగ వినోద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రములు సయ్యద్ మున్నా జానా ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు జానప్రభాకర్ మాట్లాడుతూ మన గృహాలల్లో జరిగే శుభకార్యాలకు బంధుమిత్రులతో ఘనంగా జరుపుకుంటాము బీదలను ఎవరు జ్ఞాపకం చేసుకోండి కానీ ధనుంజయ దంపతులు కుమారుని పుట్టినరోజు అభాగ్యులకు నూతన వస్త్రంలో ఇచ్చుట ఎంతో సంతోషకరమైన విషయం ప్రతి ఒక్కరూ మన చుట్టూ ఉన్న నిరుపేదలను జ్ఞాపకం చేసుకొని వారి అవసరాలు తీర్చడంలో ఉన్న తృప్తి ఎందులో లేదు పేదలపైన దయ ప్రేమ కనికరము చూపడం వల్ల దేవుడు కూడా మనల్ని దీవిస్తాడు అని ఈ సందర్భంగా తెలిపినారు

## పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించండి

**పోషణ్ పక్వాడ ద్వారా పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



నంద్యాల, : జిల్లాలో బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అక్కడే విద్యనభ్యసించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులు, మండల, నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎంఈఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆర్డీఓలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డిఈఓ జనార్దన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదిలోపు బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జిఓఎంఎస్.117 ప్రకారం పాఠశాల సర్దుబాటు చేసిన తరుణంలో కొంత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేటు పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సదరు జిఓలో సవరణలు చేస్తూ ప్రజా ప్రతినిధులు, పేరెంట్స్ కమిటీతో చర్చలు జరిపి ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఒకటవ తరగతిలో చేరాలనుకున్న అంగన్వాడీ పిల్లలను గుర్తించి చేర్చేలా స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంఈఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మిగతా పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి విద్యను అందిస్తున్నాం, వారికి అందించే భోజన సదుపాయం, వారికి కల్పించే భద్రతా ప్రమాణాలపై పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడి పిల్లలు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు పోషణ్ పక్వాడ ఉత్సవాలు

ఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషణ్ పక్వాడ ద్వారా పౌష్టికరమైన ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా రక్తహీనత, ఎదుగదల లోపం, అనీమియా ఉండకుండా సంపూర్ణ ఆరోగ్యంగా పిల్లలు ఉండే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మునగాకు తినడం వల్ల రక్తహీనతకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు.

# శవ రాజకీయాలు మానుకోండి

**ఉత్తుత్తి రాస్తారోకోలు మానుకోండి**

**ప్రజలు మీ చీటి చించేసిన బుద్ధి రాలేదా : మంత్రి సవిత**

తిరుపతి గోశాల పై స్పందించారు మంత్రీ సవిత,శ్రీ సత్యసాయిజిల్లా పెనుకోండ మండలం మొటువారిపల్లి లో గురువారం నూతన రోడ్డుకు భూమి పూజ చేసారు మంత్రి సవిత,గ్రామం పుట్టినప్పటి నుండి ఇంత వరకు రోడ్డు లేని ఈ గ్రామానికి కూటమి ప్రభుత్వం లో 1 కోటి 60 లక్షలతో నూతన రోడ్డు శిలాఫలకం ఆవిష్కరించి,పూజ చేసారు,అనంతరం మీడియాతో మాట్లాడూతు వైసిపి పార్టీకి ప్రజలు చీటి చించేసిన బుద్ధి రాలేదని,వారి ప్రభుత్వంలో ప్రజలకు,గోవులకు రక్షణ లేదని,కూటమి ప్రభుత్వం వచ్చాకా ప్రజలతో పాటు గోవులను సంరక్షిస్తున్నామని,సియం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా గోకులం షెడ్డులు,నీటి తోట్టీలు నిర్మించామని,వైసిపి ఉత్తుత్తి రాస్తా రోకోలు చేయడం,శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు మంత్రి సవిత...

## ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం సమాన అవకాశాల దిశగా కొత్త దశ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ:-



శింగనమల,: శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ,ఎస్సీ ఉపవర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ఆమోదం తెలపడం సామాజిక న్యాయంపై రాష్ట్రం తీసుకున్న కీలక నిర్ణయమని అభిప్రాయ పడ్డారు.ఈ నిర్ణయం దశాబ్దాలుగా న్యాయం కోసం పోరాడుతున్న దళిత వర్గాలకు ధైర్యాన్ని ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. మంత్రి మండలి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను పరిగణనలోకి తీసుకుని,మంత్రుల సిఫారసుల మేరకు ఎస్సీ వర్గీకరణను ఆమోదించడం వలన అన్ని ఉపకులాలకు సమాన న్యాయం చేయాలనే లక్ష్యం ముందుకు సాగిందని ఆమె వివరించారు."గ్రూప్%-%1కి 1%, గ్రూప్%-%2కి 6.5%, గ్రూప్%-%3కి 7.5% రిజర్వేషన్లు కేటాయించడమే దీనికి నిదర్శనం.రాబోయే డీఎస్సీ నోటిఫికేషన్ నుంచే ఈ విధానం అమలులోకి వస్తుంది.ఇది విద్య మరియు ఉద్యోగాల్లో సమాన అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది,"అని శ్రావణి శ్రీ అన్నారు.దళిత వర్గాల్లో మాల,మాదిగ తదితర ఉపకులాల మధ్య సమతుల్య త సాధించడానికి ఈ నిర్ణయం తొలి అడుగుగా నిలుస్తుందన్నారు."ఇది దళితుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వంగా తీసుకున్న శాశ్వత చర్య. ప్రజలంతా దీన్ని స్వాగతించాలి,"అంటూ ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నార్పలలో సర్వసభ్య సమావేశం సమర్థవంతంగా ముగింపు:-

**మండల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కృషిపై ఎంపీడీఓ ప్రశంస.!**

**అధికారుల గైర్హాజరుపై సమావేశంలో అసంతృప్తి వెల్లువ.!**

**సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలకు ఎంపీడీవో హెచ్చరిక.!**




శింగనమల: శింగనమల నియోజకవర్గం, నార్పల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం శాంతియుతంగా ముగిసింది.ఎంపీపీ నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షతన,ఎంపీడీఓ భాస్కర్ రాయల్ సమన్వయంతో సమావేశం నిర్వహించ బడింది.వివిధ శాఖల అధికారులు,జెడ్పీ వైస్ ఛైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, ఎంపీటీసీలు,సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో హాజరయ్యారు. సమావేశంలో ప్రసంగించిన ప్రజా ప్రతినిధులు మండల స్థాయిలో ఎదురవుతున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఐకేపీ రుణాల మంజూరులో పారదర్శకత లేకపోవడం,విద్యుత్ సరఫరా లో అంతరాయం,అంగన్వాడీ కేంద్రాలకు సరైన సదుపాయాల లేమి వంటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.ఈ సమస్యలపై అధికారుల స్పందన విచిత్రంగా కనిపించింది. విద్యుత్ శాఖ ఏఈ నీలకంఠం మాట్లాడుతూ తాను బాధ్యత చేపట్టిన నాటి నుంచి విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. అంగన్వాడీల అంశంలో ఎంపీడీఓ భాస్కర్ స్పందిస్తూ ఐసిడిఎస్ సిడిపిఓ గైర్హాజరును ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ విషయానికి వచ్చేసరికి తహసీల్దార్ హాజరు కాకపోవడం సమావేశంలో కలకలం రేపింది.దీనిపై ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులపై సమావేశాలకు గైర్హాజరుగా ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ మేరకు ఎంపీడీఓ మాట్లాడుతూ హాజరుకాని అధికారుల వివరాలను జిల్లా అధికారులకు,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి నివేదిస్తామని హామీ ఇచ్చారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ నిరంతర కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని ఎంపీడీఓ అన్నారు.సమావేశంలో పలు శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# మహా శివరాత్రి స్పెషల్

# తెలంగాణలోని ప్రముఖ శైవక్షేత్రాలు ఇవే










హిందువులకు ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. ప్రతినెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి వస్తుండగా.. ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. శివరాత్రి సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, వేయి స్తంభాల గుడి, కొమురవెల్లి మల్లన్న ఆలయం ఇలా ప్రముఖ ఆలయాలకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. శివరాత్రి పర్వదినం రోజున రాత్రి జాగరణలతో పాటు విశేష పూజలు, అభిషేకాలు చేస్తారు. శివరాత్రి సందర్భంగా తెలంగాణలో ఉన్న ప్రముఖ శైవ ఆలయాల గురించి ఓ సారి తెలుసుకుందాం..!

### వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం..

ఈ ప్రముఖ శైవక్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో ఉన్నది. పరమేశ్వరుడు ఇక్కడ రాజరాజేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. హైదరాబాద్కు దాదాపుగా 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇంద్రుడి బ్రహ్మహత్య పాపాన్ని నివారించిన క్షేత్రంగా పురాణాల్లో ఉన్నది. ఆలయంలో శివరాత్రి వేడుకలు మూడురోజుల పాటు జరుగుతాయి. వేడుకలకు తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. మహాశివరాత్రి రోజున భక్తులు ఇక్కడే శివనామస్మరణలు చేస్తూ జాగరణ చేస్తారు.

### కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం..

మల్లికార్జున స్వామి దేవాలయం సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ఉన్నది. ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉన్నది. దాదాపు 500 సంవత్సరాల కిందట ఇక్కడ మహేశ్వరుడు మల్లన్నగా కొలువుదీరి పూజలు అందుకుంటున్నాడు. ఇక్కడ సంక్రాంతికి జరిగే పట్నాల వేడుకలను చూసేందుకు రెండు కండ్లు సరిపోవు. సంక్రాంతికి ముందు మల్లికార్జున స్వామి కల్యాణం ఎంతో వైభవంగా జరుగుతుంది. సంక్రాంతి నుంచి ఉగాది వరకు ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చి బోనాలు సమర్పిస్తుంటారు.

### రామప్ప.. రామలింగేశ్వరస్వామి

రామలింగేశ్వరస్వామి ఆలయంలో ములుగు జిల్లా పాలంపేటలో ఉన్నది. వరంగల్కు 77 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ ఆలయాన్ని కాకతీయులు నిర్మించారు. ఇక్కడ శివుడు రామలింగేశ్వరుడిగా భక్తులకు దర్శనమిస్తాడు. స్వామివారిని రుద్రేశ్వరుడిగాను పూజలందుకుంటాడు. అద్భుతమైన శిల్పకళా సంపదకు రామప్ప ఆలయం నిలయం. ఈ ఆలయ నిర్మాణం వరంగల్లోని ప్రసిద్ధ ఘనపూర్ దేవాలయాలన్ని పోలి ఉంటుంది. ఒక్కసారైనా ఆలయాన్ని ప్రతీ ఒక్కరూ దర్శించాల్సిందే. రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందింది.



### కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం..

ఈ క్షేత్రం జయశంకర్భూపాలపల్లిలో ఉన్నది. తెలంగాణవ్యాప్తంగా ఆలయం అందరికీ తెలిసిందే. ఈ క్షేత్రంలోనే యముడికి పరమశివుడు దర్శనమిచ్చాడు. అందుకే ఇక్కడ శివుడు కాళేశ్వరుడిగా, ముక్తేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఇక్కడ రెండు శివలింగాలు కనిపిస్తాయి. మొదట కాళేశ్వరుడిని దర్శించుకున్నాకే.. ముక్తేశ్వరుడిని దర్శించుకుంటారు. లింగాలకు రెండు రంధ్రాలు కనిపిస్తాయి. వాటిలో నీళ్లు పోస్తే ఒక ధార వెళ్లి గోదావరి నదిలో.. మరొకధార ప్రాణహిత సంగమంలో కలుస్తాయని భక్తుల విశ్వాసం.

### కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం..

### కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం..

### వేయిస్తంభాల గుడి.. హన్మకొండ

వేయిస్తంభాల ఆలయం హన్మకొండలో ఉన్నది. యావత్దేశంలోనే ప్రసిద్ధి. 12వ శతాబ్దంలో కాకతీయ రాజు రుద్రమదేవుడు నిర్మించాడు. ఈ ఆలయం త్రికూటాత్మకంగా ఉంటుంది. ఇందులో శివుడు, విష్ణుమూర్తి, సూర్యభగవానుడు కొలువై ఉన్నారు. కాకతీయుల శిల్పకళా శైలితో అలరారే ఈ త్రికూటాలయంలో నక్షత్రాకార పీఠంపై రుద్రేశ్వరుడు లింగ రూపంలో పూజలందుకుంటున్నాడు. ప్రధానాలయం తూర్పుకు అభిముఖంగా అద్భుతమైన వాస్తుకళతో అలరారుతూ చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది. ఆలయ ముఖమండపానికి ఉత్తరాభిముఖంగా నందీశ్వరుడి విగ్రహం నల్లరాతితో మలచబడి.. కల్యాణ మండపం, ప్రధాన ఆలయాలకు మధ్య ఠీవీగా దర్శనమిస్తుంది.

### కీసరలో రామలింగేశ్వరుడిగా..

రామలింగేశ్వర స్వామి హైదరాబాద్కు కూతవేటు దూరంలో కీసరలో ఉంటుంది. ఇక్కడ రాముడు పూజ చేసేందుకు ఓ లింగాన్ని వారణాసి నుంచి తీసుకురావాలని హనుమంతుడికి చెబుతాడు. అక్కడికి వెళ్లిన ఆంజనేయుడు అక్కడ 101 లింగాలను చూస్తాడు. ఏది తీసుకురావాలో తెలియక అన్నింటిని తీసుకువస్తాడు. అప్పటికే ఆలస్యం కావడంతో శివుడే ప్రత్యక్షమై రాముడికి లింగాన్ని ప్రసాదించినట్లుగా స్థలపురాణం. తాను తెచ్చిన లింగాలకు పూజించలేదనే అలకతో వాయుపుత్రుడు లింగాలనే విసిరేస్తాడని.. అందుకే కీసరలో ఎక్కడ చూసినా శివలింగాలే కనిపిస్తాయని చెబుతుంటారు.

### ఛాయా సోమేశ్వర ఆలయం..

ఈ ఆలయం నల్లగొండ జిల్లా కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలోని పానగల్లో ఉంది. ఇక్కడ శివుడు సోమేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఈ ఆలయానికి ఎంతో విశిష్టత, ప్రత్యేకత ఉన్నది. శాస్త్రవేత్తలకు సైతం ఈ ఆలయం సవాల్విసురుతున్నది. ఈ ఆలయంలోని శివలింగంపై నిత్యం నీడ ఉండడం ప్రత్యేకత. గర్భాలయంలో ఉన్న శివలింగం వెనుక ఉన్న గోడపై పగలు మొత్తం కనిపించే.. సూర్యరశ్మితో సంబంధం లేని స్తంభాకార నీడ పడడం ఇక్కడ విశేషం. ఆ సమీపంలోనే పచ్చల సోమేశ్వరాలయం ఉంటుంది. నవరత్నాల్లో ఒకటైన పచ్చరాయితో ఈ లింగాన్ని మలిచారు. కాకతీయ సామంతరాజుల కాలంలో ఈ ఆలయాలను తీర్చిదిద్దారు.

### ఐనవోలు మల్లన్న క్షేత్రం..

ఐనవోలు మల్లికార్జున క్షేత్రం వరంగల్జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రాన్ని ఆరో విక్రమాదిత్యుడి మంత్రి అయ్యనదేవుడు క్రీస్తుశకం 1076లో నిర్మించినట్లుగా చరిత్ర చెబుతున్నది. ఈ ఆలయంలో పరమేశ్వరుడు.. లింగరూపంలో కాకుండా భీకరంగా విగ్రహరూపంలో దర్శనమిస్తాడు. ఇక్కడ వార్షిక ఉత్సవాలు ప్రతియేటా శివరాత్రి సందర్భంగా జరుగుతాయి. పాంచాహ్నిక దీక్షతో.. ఐదురోజుల పాటు అయిదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. రోజుకో వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహర్తిన్నారు. ప్రతీ మాసశివరాత్రిరోజున మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం, శాంతికల్యాణం, రుద్రహోమం నిర్వహిస్తారు.

### జడల రామలింగేశ్వరస్వామి..

ఈ ఆలయం నార్కట్పల్లిమండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో చెర్వుగట్టులో ఉన్నది. ఆ గ్రామానికి తూర్పు వైపున ఒక చెరువు, ఆ చెరువు గట్టున పార్వతీ సమేత మల్లికార్జునస్వామి దేవాలయం ఉంది. ఆలయానికి పశ్చిమాన కొండపై జడల రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. శివలింగంపై జడల మాదిరిగా రేఖలు కనిపిస్తాయి. దాంతో ఈ శివలింగాన్ని పరశురాముడు ప్రతిష్ఠించడం వలన, కొండ దిగువన పార్వతీదేవి కొలువైవున్న కారణంగా ఈ స్వామిని పార్వతీ జడల రామలింగేశ్వరుడిగా పిలుస్తుంటారు. పరశు రాముడు ఈ శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ప్రతీతి. క్షత్రియ సంహారానంతరం, తన పాప ప్రక్షాళన కోసం పరశురాముడు 108 శివలింగాలను ప్రతిష్టించాడనీ, ఆయన ప్రతిష్టించిన 108 శివలింగాలలో చివరి లింగం జడల రామలింగేశ్వర స్వామిదని స్థలపురాణం. ఏటా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

# హజ్ యాత్రికులకు వసతుల కల్పన

## వ్యాక్సినేషన్ ప్రారంభించిన మంత్రి ఫరూక్




నంద్యాల జిల్లా : ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు అందరికి ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని నేషనల్ పీజీ కళాశాలలో జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు, నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు1630 మంది యాత్రికులు వెళ్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ సెంటర్ల నుంచి వివిధ దశల్లో హజ్ కు బయలుదేరడం జరుగుతుందని అన్నారు.ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సలహాలు,సూచనలు పూర్తిస్థాయిలో అందిస్తూ పవిత్ర హజ్ యాత్ర దిగ్విజయంగా జరిగేలా నంద్యాల జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్




చేస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

మొదటి దఫా లో హజ్ కి వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్ ను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం హజ్ యాత్రకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా తయారుచేసిన బ్యాగ్ లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

### ఉర్దూ భాష ప్రాముఖ్యతపై పోస్టర్ విడుదల

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉర్దూ భాష ప్రాముఖ్యత పై రూపొందించిన వాల్ పోస్టర్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాష మన దేశ భాష అని, గంగ జమున తేహజీబ్ కు (హిందూ, ఇస్లామిక్ సంస్కృతిక సమ్మేళనానికి) ఉర్దూ భాష ఒక అత్యున్నత ప్రతీక అని అన్నారు. ఉర్దూ భాష ఒక ప్రాంతం, ఒక వర్గం, ఒక మతానికి చెందినది కాదని, ఇది మన అందరి భాష అని పేర్కొన్నారు. మనందరం ఉర్దూ భాషను నేర్చుకోవడం, మాట్లాడడం నేర్చుకొని అందులోని మాధుర్యాన్ని చవిచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, నేషనల్ కళాశాలల ఏవో రఫీ అహ్మద్,హాఫీజ్ అమ్జద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

### పుస్తకాలు ఆన్‌లైన్‌లో అమ్మడమే మంచిది

'కథా ప్రపంచం' కిరణ్

తిరుపతిలో ఓ సాహిత్య జీవి ఒంటి చేత్తో అరుదైన పుస్తకాలను ప్రచురించి సాహిత్య ప్రపంచానికి అందిస్తూ ఉన్నాడు. బాల సాహిత్యం, తెలుగు కథలు, నవలలు, ఇతర భాషలు, ఇతర దేశాలకు చెందిన రచనల తెలుగు అనువాదాలు ప్రచురిస్తున్నాడు. ఆయన పేరు కిరణ్. కథాప్రపంచం కిరణ్‌గా, తిరుపతి కిరణ్‌గా సుపరిచితుడు. ఆయనతో సంభాషణ.. మాది తిరుపతి. నాన్న టీటీడీ ఉద్యోగం చేసేవారు. నేను హైదరాబాదులో బీకాం చదువుకున్నాను. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో మీడియా రంగంలో పని చేశాను. కొంత భక్తి ఉన్నా, సాహిత్యమంటే ప్రాణం. ఇందువల్ల సాహిత్య రంగం లోనే పూర్తి కాలం పని చేయాలని నిర్ణయించుకున్నాను. పుస్తకాలను చదవడం, మనసుకు నచ్చిన పుస్తకాలను ప్రచురించడం ఒక వ్యాపకంగా పెట్టుకున్నాను. పాఠకుల నుంచీ మంచి ఆదరణ లభిస్తుండటంతో సాహిత్య ప్రచురణ రంగంలోనే కొనసాగుతున్నాను. తిరుపతి కపిలతీర్థం రోడ్డులో నవభారతి స్కూల్లో ఐదవ తరగతి వరకూ చదువుకున్నాను. ఆ స్కూల్ నిర్వా హకుడు ఏనుగుల రామస్వామి నాయుడు స్కూల్‌లో సాహిత్య వాతావరణాన్ని ఏర్పరిచారు. చందమామ, బాల జ్యోతి, బాలమిత్ర, బుజ్జాయి, బొమ్మరిల్లు పత్రికలు తెప్పించేవారు. అక్కడికి వచ్చే హిందూ పత్రికలోని యంగ్ వరల్డ్ చాలా ఆసక్తిగా ఉండేది. మొదట పుస్తకాల్లో బొమ్మలంటే ఇష్టం ఉండేది. హైదరాబాద్ చేరాకా అబిడ్స్ పాత పుస్తకాలే నా ప్రపంచం. అఫల్‌గంజ్ లైబరీలో చాలా చదువుకున్నాను. తెలియకుండానే సాహిత్యం పట్ల ఆసక్తి కల్గింది. మీ 'కథా ప్రపంచం' ప్రచురణల గురించి చెప్పండి? 2013 లో కథా ప్రపంచం పేరున ఫేస్‌బుక్ పేజ్, ఆ తర్వాత బ్లాగ్, వెబ్‌సైట్ మొదలుపెట్టి నిర్వహించాను. సాఫ్ట్‌వేర్ రంగానికి చెందిన వేలాదిమంది స్పందించేవారు. వారు కోరిన పుస్తకాలు, రచయితల వివరాలు సైతం అందించేవాడిని. ఇలా ముల్క్‌రాజ్ ఆనంద్, ఆర్‌కె నారాయణ్, కెఏ అబ్బాస్ వంటి రచయితల గురించి తెలుసుకున్నాను. ఇలాంటి గొప్ప రచయితల గురించి నేనే పుస్తకాలను ఎందుకు తీసుకురాకూడదనే ఆలోచన కలిగింది. ప్రచురించటంమొదలుపెట్టాను. ఇప్పటిదాకా యాభై పుస్తకాలు తెచ్చాను. గోపిని కరుణాకర్ 'మా తిరుపతి కొండ కథలు' మొదట ప్రచురించాను. ఆ తర్వాత ఎస్వీ రంగారావు కథలు, మధురాంతకం రాజారాం బాలల కథలు, ముళ్ళపూడి శ్రీదేవి 'రమణీయ శ్రీ రామాయణం', ప్రేమ్‌చంద్ కథావళి, కమలాదాస్ 'కుక్కలు' మొదలైన పుస్తకాలు ప్రచురించాను. నేను ప్రచురించిన యాభై పుస్తకాల్లో సగం బాల సాహిత్యమే. పిల్లల కోసం బేతాళ కథలు ఏడు భాగాలు, చందమామ బాలల కథా సాహిత్యం ఐదు భాగాలు, పిల్లల పిట్ట కథలు ఐదు భాగాలు ప్రచురించాను. పరోపకారి పాపన్న కథలు, దుర్గేశ నందిని, గుండు భీమన్న కథలు వంటి పుస్తకాలను పిల్లలను దృష్టిలో ఉంచుకొని ప్రచురించాను. మొదట్లో పుస్తక విక్రేతలకు పుస్తకాలు ఇచ్చి ఇబ్బంది పడ్డాను. ఆన్‌లైన్‌లో పుస్తకాలు అమ్ముకోవడమే మంచిదనే అభిప్రాయానికి వచ్చాను. ఇప్పుడు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ద్వారా పుస్తకాలు అందిస్తున్నాను. బుక్ ఫెయిర్లలో 'కథా ప్రపంచం' ప్రచురణలు అందుబాటులో పెడుతున్నాను. వేల కాపీలు వెయ్యకుండా పబ్లిష్ ఆన్ డిమాండ్ (పీఓడీ) పద్ధతిలో 200 పుస్తకాలు అచ్చు వేసి, ఆ తర్వాత డిమాండును బట్టి పుస్తకాలు పునర్ముద్రణ చేస్తున్నాను. కొత్త తరంలో పుస్తక పఠనం పెంచాలన్నదే లక్ష్యం. త్వరలో భాషా నైపుణ్యం ఉన్న అనువాదకులను గుర్తించడం పెద్ద సమస్య. మూల భాషలోనూ, లక్ష్య భాషలోనే కాదు, ఇరు ప్రాంతాల సామాజిక స్థితిగతుల గురించి అనువాదకులకు అవగాహన ఉండేలా చూసుకోవాలి. మూల రచయితకు సంబంధించిన కాపీరైట్స్, అగ్రిమెంట్స్, రచన ప్రతి తీసుకోవాలి. అయితే, గొప్ప రచయితల సాహిత్యాన్ని ఈ తరానికి అందించేలనే బలమైన ఆకాంక్ష ముందు ఈ సమస్యలన్నీ చిన్నవే. ప్రత్యేకించి బాల సాహిత్య రంగంలో కృషి చేయాలని ఉంది. ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో నిర్వహించే వరల్డ్ బుక్ ఫెయిర్‌లో తెలుగు పుస్తకాలను ప్రదర్శించాలని ఉంది. చాసో కథల్ని కన్నడలోకి తేవాలని అనుకుంటున్నాను. ఒడిశా రచయిత ఫకీర్ మోహన్ సేనాధిపతి రచనలను తెలుగులోకి తేవాలని అనుకుంటున్నాను. మొబైల్ వ్యాన్ ఏర్పాటు చేసుకొని దేశంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో పుస్తకం విశిష్టతను తెలియ చేయాలనే ఆశ ఉంది. కథా ప్రపంచం ద్వారా అన్ని భారతీయ భాషల్లోనూ ముఖ్యమైన పుస్తకాలను గుర్తించి ప్రచురించాలని, తెలుగులో నచ్చిన రచనలను ఇతర భాషల్లోకి అనువదించి పుస్తక రూపంలో తీసుకురావాలని ఉంది.

# తాగే నీరూ విషమై...



పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లు తాగునీటి సరఫరా లేక సామాన్య జన జీవితాలు ఇప్పటికే అగచాట్ల పాలవుతున్నాయి. ఉన్న కొద్ది నీటి వనరులూ గృహ, పారిశ్రామిక వ్యర్థాల వెల్లువతో తీవ్రంగా కలుషితమవుతున్నాయి. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లు తాగునీటి సరఫరా లేక సామాన్య జన జీవితాలు ఇప్పటికే అగచాట్ల పాలవుతున్నాయి. ఉన్న కొద్ది నీటి వనరులూ గృహ, పారిశ్రామిక వ్యర్థాల వెల్లువతో తీవ్రంగా కలుషితమవుతున్నాయి. దాంతో దెబ్బతింటున్న ప్రజారోగ్యం- అంతిమంగా ఆర్థిక ప్రగతికి శాపమవుతోంది. దేశీయంగా పట్టణ ప్రాంతాల్లో నిత్యం ఏడు వేల కోట్ల లీటర్లకు పైగా మురుగునీరు పుట్టుకొస్తోంది. అందులో దాదాపు మూడొంతులు శుద్ధి కాకుండానే నదులు, చెరువులు, ఇతర జలవనరుల్లోకి చేరుతోంది. మురుగు నీటి శుద్ధిలో అలసత్వం మూలంగా బ్రెజిల్, కెన్యా వంటి వాటితో పోలిస్తే ఇండియాకే ఎక్కువ నష్టం దాపురిస్తోందనే చేదు వాస్తవాన్ని తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. తాగునీటి కాలుష్యం వల్ల డయేరియా విజృంభించడంతో భారతావని ఏడాదికి రెండు వేల కోట్ల రూపాయలు కోల్పోతోందని అంచనా. మత్స్యసంపద వృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్న కలుషిత జలాలు దేశార్థికానికి ఏటా రూ.17 వేల కోట్లకు పైగా నష్టం చేస్తున్నట్లు పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఇటీవల మహారాష్ట్రలో జీబీ సిండ్రోమ్ ఉద్ధృతికి నీటి కాలుష్యం ఒక కారణమని తేలింది. కలుషిత జలాల కారణంగా సంభవిస్తున్న ఇలాంటి విపత్తుల తీవ్రత నానాటికీ పెరిగిపోతుండటమే ఆందోళనకరం. మురుగునీరు, ఇతర కాలుష్యకారకాల కారణంగా దేశీయంగా 323 నదుల నీటి నాణ్యత దెబ్బతిన్నట్లు అధికారిక సమాచారం వెల్లడిస్తోంది. వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెచ్చుమీరడం జలవనరులను పాడుచేస్తోంది. ప్రమాదకర పారిశ్రామిక వ్యర్థాలను నేరుగా నదులు, చెరువుల్లోకి వదిలేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. మానవ మృతదేహాలు, పశు కళేబరాలు అలాగే వాటిలోకి వచ్చి చేరుతున్నాయి. ఇక పట్టణాల మురుగు సరేసరి. దానికితోడు ఎక్కడికక్కడ గుట్టలుగా పేరుకుపోతున్న చెత్తవల్లా స్థానిక జల వనరులు విషతుల్యం అవుతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ నీటినే తాగుతున్న ఎంతోమంది ప్రాణాలు కడతేరిపోతున్నాయి. మరెందరో ఆస్పత్రిపాలై ఆర్థికంగా చితికిపోతున్నారు. ఒక్క డయేరియా వల్లే ఇండియాలో ఏటా 15 లక్షల మంది పిల్లలు చనిపోతున్నట్లు గతంలో వెలుగు చూసింది. కాలుష్య కారకాలతో నిండిన నీటితో పండుతున్న కూరగాయల ద్వారా మన శరీరాల్లోకి చేరుతున్న భారలోహాలు క్యాన్సర్లకు కారణమవుతున్నాయి. ఇంతటి అనర్థాలకు దారితీస్తున్న జలకాలుష్యాన్ని నివారించేందుకు ప్రభుత్వాలు తక్షణం కంకణబద్ధం కావాలి. సింగపూర్, డెన్మార్క్, చిలీ, స్వీడన్ వంటివి జలవనరులను కంటికి రెప్పలా కాచుకుంటూ తమ పౌరులకు పరిశుభ్రమైన నీటిని అందిస్తున్నాయి. మురుగు శుద్ధిలో స్విట్జర్లాండ్, సింగపూర్‌లు మేలిమి విధానాలను పాటిస్తున్నాయి. వీలుని బట్టి వాటిని మనదగ్గరా అమలు చేయాలి. వ్యర్థజలాలను శుద్ధిచేసి పారిశ్రామిక, సాగు అవసరాలకు వినియోగిస్తే నీటి ఎద్దడిని కొద్దిమేర తగ్గించవచ్చు. అందుకోసం మురుగు శుద్ధి కేంద్రా(ఎస్‌టీపీ)లను తగినన్ని నెలకొల్పాలి. అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన ఎస్‌టీపీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలి. నదులు, చెరువులను చెత్తబుట్టలుగా భావించే కర్మాగారాలపై కఠిన చర్యలు తీసుకోవడమూ తప్పనిసరి. దేశార్థికానికి జీవగర్ర వంటి గంగానదిని స్వచ్ఛంగా మార్చేందుకు 'నమామి గంగే'కి శ్రీకారం చుట్టారు ప్రధాని మోదీ. ఆ కార్యక్రమం స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు సైతం తమ పరిధిలోని నీటి వనరుల పరిరక్షణకు నడుంకట్టాలి. గంగా బాగుసేత వంటి భారీ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం చేపట్టినప్పుడు- స్థానిక చెరువులు, కుంటలు, నదులకు జీవకళ తేవడం రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలకు అసాధ్యమేమీ కాదు!

# ఆరోగ్యానికే కాదు... ఆర్థికానికీ సత్తువ!



'వికసిత భారత్' స్వప్నసాకారం బలమైన ఆర్థిక ప్రగతితోపాటు ఆహార, పౌష్టిక భద్రతను సాధించడంతో ముడివడి ఉంది. ఇందులో దేశీయ పౌల్ట్రీ పరిశ్రమకు గణనీయ భాగస్వామ్యం ఉన్నా, తగిన గుర్తింపు లభించడం లేదు. 'వికసిత భారత్' స్వప్నసాకారం బలమైన ఆర్థిక ప్రగతితోపాటు ఆహార, పౌష్టిక భద్రతను సాధించడంతో ముడివడి ఉంది. ఇందులో దేశీయ పౌల్ట్రీ పరిశ్రమకు గణనీయ భాగస్వామ్యం ఉన్నా, తగిన గుర్తింపు లభించడం లేదు. ఈ పరిశ్రమ ప్రజలకు ప్రొటీన్ ఆహారాన్ని అందించడమే కాకుండా, లక్షలాది రైతులకు ఆర్థిక సుస్థిరత కల్పిస్తోంది. దేశ జనాభాతో పాటే ప్రజల ఆదాయమూ గత 15 ఏళ్లుగా పెరుగుతూ వచ్చింది. కోడిమాంసం, కోడిగుడ్ల వినియోగమూ పెరిగి డిమాండ్ ఇనుమడించింది. రానున్న దశాబ్ద కాలంలో దేశ జనాభా 150 కోట్లు దాటి, 2047నాటికి 160 కోట్లకు చేరనుందని అంచనా. పౌల్ట్రీ రంగ ప్రస్తుత పరిస్థితి ఆశాజనకంగా ఉంది. భారత్ ఏటా 35 కోట్ల లేయర్ కోళ్లను ఉత్పత్తి చేస్తోంది. దేశంలో వారానికి 1.1 కోట్ల బ్రాయిలర్లు, 12వేల కోట్ల కోడిగుడ్లతో పాటు 4.5 కోట్ల టన్నుల కోడి మాంసం ఉత్పత్తి అవుతోంది. 2047 నాటికి లేయర్ కోళ్ల సంఖ్య 130 కోట్లకు, బ్రాయిలర్‌ల సంఖ్య 65 కోట్లకు చేరతాయని అంచనా. ఈ ప్రగతి దేశంలో ఉత్పత్తి అయ్యే కోడిగుడ్ల సంఖ్యను దాదాపు 61వేల కోట్లకు చేర్చే అవకాశముంది. ఆ మేరకు దాణా ఉత్పత్తిలోనూ పురోగతి సాధించాల్సి ఉంది. దాణా డిమాండ్ ప్రస్తుతమున్న అయిదు కోట్ల టన్నుల నుంచి 2035 నాటికి 11.5కోట్ల టన్నులకు, 2047 నాటికి 18కోట్ల టన్నులకు పెరగవచ్చు.

### దాణా ఉత్పత్తి కీలకం

ప్రస్తుతం కోళ్ల దాణా ఉత్పత్తిలో మొక్కజొన్న, వరి, ఆవాలు, సోయాబీన్‌తో తయారయ్యే అధిక ప్రొటీన్ కలిగిన డీఆయిల్డ్ కేక్‌ను వాడుతున్నారు. దేశంలో మూడు కోట్ల టన్నుల మేర మొక్కజొన్న ఉత్పత్తి అవుతున్నా, దాంట్లో అధిక భాగాన్ని ఇథనాల్ ఉత్పత్తికే తరలిస్తున్నారు. 2047 నాటికి ఇథనాల్ పరిశ్రమ నుంచి మొక్కజొన్నకు భారీగా డిమాండ్ పెరగనుంది. ఆ మేరకు ధరలు కూడా ఎగబాకవచ్చు. మొక్కజొన్న ధరల్లో ఏమాత్రం పెరుగుదల కనిపించినా, అది కోడిమాంసం, కోడిగుడ్ల ఉత్పత్తి ధరలను అమాంతం పెంచేస్తుంది. అవి సామాన్యులు భరించలేని స్థాయిలో ఉంటే, పౌల్ట్రీ పరిశ్రమకు ఇబ్బందులు ఎదురవుతాయి. దేశంలో దాణా ఉత్పత్తి నిర్వహణకు దీర్ఘకాలిక వ్యూహం అవసరం. దాణా కొరత, ధరల్లో పెరుగుదల కోళ్ల పరిశ్రమపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. డీఆయిల్డ్ కేక్‌ను దిగుమతి చేసుకోవడం వంటి తాత్కాలిక పరిష్కారాలు సత్ఫలితాలు ఇవ్వవు. దేశీయంగా మొక్కజొన్న, సోయాబీన్, ఆవాల ఉత్పత్తిని పెంచడమే ఈ సమస్యకు మన్నికైన పరిష్కారం. సాగుభూమిని పెద్దగా పెంచలేం కాబట్టి, అధిక దిగుబడులను సాధించడంపైనే ప్రధానంగా దృష్టి సారించాలి. మన దగ్గర మొక్కజొన్న దిగుబడి హెక్టారుకు 3-4 టన్నులే. అదే అమెరికాలోనైతే 10-12 టన్నులు, చైనాలో 6-7 టన్నుల మేర ఉంటోంది. 2047 నాటికి 12 కోట్ల టన్నుల దిగుబడి సాధించాలంటే భారత్ తన మొక్కజొన్న ఉత్పాదకతను మూడింతలు పెంచాలి. ఇందుకు ఏటా 4.8శాతం కాంపౌండెడ్ వృద్ధి(సీఏజీఆర్) సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇది 3.2 శాతంగానే ఉంది. దేశంలో సోయాబీన్ ఉత్పత్తి కూడా బ్రెజిల్, అమెరికా వంటి దేశాలకన్నా చాలా వెనకబడిపోయింది. ఆయా దేశాల్లో హెక్టారుకు నాలుగు టన్నుల దిగుబడి లభిస్తుంటే, భారత్‌లో అది 1.2 నుంచి 1.5 టన్నుల మధ్యే ఉంటోంది. ఈ దిగుబడులను పెంచుకోవడం దేశంలో వంట నూనెల అవసరాలను తీర్చడానికి, కోళ్లదాణా పరిశ్రమకు ప్రాణప్రదమైనది.

### ధరల నియంత్రణకు మార్గం

దాణా సమస్యను సమర్థంగా ఎదుర్కోవాలంటే, వ్యవసాయంలో కొత్తరీతుల్ని అందిపుచ్చుకోవాల్సిందే. ప్రధానంగా అధిక దిగుబడులను ఇచ్చే మొక్కజొన్న, సోయాబీన్ వంగడాలను రూపొందించే బ్రీడింగ్, బయోటెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెరగాలి. ప్రపంచవ్యాప్తంగా జన్యుమార్పిడి రకాలు అధిక దిగుబడులు సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. భూసారాన్నీ, ఉత్పాదకతనూ పెంపొందించడమే కాకుండా... సమర్థ సాగునీటి నిర్వహణ, కర్బన ఉద్గారాల కట్టడి వంటి చర్యల ద్వారా ఉత్పాదకతను పెంచుకోవాలి. పౌల్ట్రీ పరిశ్రమకు నిరంతరంగా ముడి పదార్థాలను సరఫరాచేసే వ్యవస్థ అవసరం. మెరుగైన మౌలిక సదుపాయాలు, శీతల గిడ్డంగులనూ సమకూర్చుకోవాలి. ఇవన్నీ ధరల నియంత్రణకు దోహదపడతాయి. క్రిముల ప్రొటీన్, ఆల్గే, వ్యవసాయ ఉపఉత్పత్తులు వంటి ప్రత్యామ్నాయ దాణా ముడిసరకులు సంప్రదాయంగా ఉపయోగించే ధాన్యాల అవసరాన్ని చాలామటుకు తగ్గిస్తాయి. విభిన్నమైన దాణా ముడిసరకుల వాడకం వల్ల మొక్కజొన్న, సోయాబీన్‌లపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది.

### భిన్న రంగాల సమన్వయంతో...

కోళ్లదాణాలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి భిన్న రంగాల సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరముంది. ప్రభుత్వం సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించడం ద్వారా వ్యవసాయ రంగానికి ఊతమందించాలి. వ్యవసాయ పరిశోధనలపై పెట్టుబడులు పెంచాలి. మొక్కజొన్న, సోయాబీన్, ఆవాల జన్యుమార్పిడి వంగడాల ప్రోత్సాహానికి తగిన వాతావరణం కల్పించాలి. ప్రైవేట్ రంగంలోని వ్యవసాయ వాణిజ్యవేత్తలు, పౌల్ట్రీ ఉత్పత్తిదారులు సైతం నవీకరణ, మౌలిక సదుపాయాల కల్పనకు పెట్టుబడులు సమకూర్చి... దాణా ముడిసరకుల ఉత్పత్తి, సరఫరాను బలోపేతం చేయాలి. ముడి సరకులకు సంబంధించిన సమస్యలను అధిగమించడానికి విదేశాల నుంచి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవాలి. వికసిత భారత్ దిశగా సాగే పయనం భారత పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధితో పెనవేసుకుని ఉంది. వందేళ్ల స్వతంత్ర భారతం ఆరోగ్యకరమైన కోడి మాంసాన్ని భారీగా ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని సాధించడానికి ఇప్పటి నుంచే మరింతగా కృషి చేయాలి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, సమగ్ర పద్ధతుల్ని అనుసరించడం అనివార్యం. పౌల్ట్రీ పరిశ్రమ కేవలం ఒక ఆహార వనరు మాత్రమే కాదు. దేశ ఆహార భద్రతకూ, ఆర్థికాభివృద్ధికీ అది మూలస్తంభం వంటిది

# మంచు కరిగి ముంచుకొస్తున్న ముప్పు



భూతాపం పెరుగుదల కారణంగా అనేక అనర్థాలు వాటిల్లుతున్నాయి. పలు దేశాల్లో కుండపోత వానలు, వరదలు, కరవు తరహా పరిస్థితులు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా హిందూకుష్-హిమాలయ ప్రాంతంలో మంచు వేగంగా కరిగిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భూతాపం పెరుగుదల కారణంగా అనేక అనర్థాలు వాటిల్లుతున్నాయి. పలు దేశాల్లో కుండపోత వానలు, వరదలు, కరవు తరహా పరిస్థితులు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా హిందూకుష్-హిమాలయ ప్రాంతంలో మంచు వేగంగా కరిగిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భూతాపాన్ని కట్టడి చేయకపోతే, అక్కడి హిమనదాలు 2100 నాటికి 75శాతం మేర మంచును కోల్పోయే ప్రమాదముంది. భూమి మీద ఆర్కిటిక్, అంటార్కిటిక్‌ల తరవాత అత్యధిక మంచు దక్షిణ, మధ్యాసియాల్లోని పర్వత శ్రేణుల్లో, టిబెట్ పీఠభూమిలో పోగుపడి ఉంది. అందుకే ఈ ప్రాంతాన్ని మూడో ధ్రువమని పిలుస్తారు. దీని పరిధిలోకి వచ్చే హిందూకుష్-హిమాలయాలు అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, భారత్, బంగ్లాదేశ్, చైనా, భూటాన్, నేపాల్, మయన్మార్‌లలో 3,500 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉన్నాయి. అయితే, హిమాలయాల్లో అత్యున్నత శిఖరమైన ఎవరెస్ట్ మీద నేడు మంచు తరిగిపోతోంది. ప్రధానంగా అత్యంత ఎత్తున ఉన్న దక్షిణ కోల్ హిమనదం గణనీయంగా మంచును కోల్పోతోంది. అక్కడ 1990 దశకానికి ముందున్న మంచులో ఇప్పుడు సగమే మిగిలిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. హిమాలయాల పడమటి భాగమైన హిందూకుష్ పర్వత శ్రేణిలో ఉష్ణోగ్రత ప్రపంచ సగటుకన్నా మూడింతలు వేగంగా పెరిగిపోతోంది.

### ప్రమాదంలో జనజీవితాలు

భారతదేశంలోని హిమనదాల్లో మంచు కరిగి నీరవ్వడమే కాదు, కట్టలు తెంచుకుని మరీ తరచూ ఆకస్మిక వరదలు తెచ్చిపెడుతోంది. 2013లో కేదార్‌నాథ్‌లో అటువంటి ఉత్పాతమే సంభవించింది. 2021లో ఉత్తరాఖండ్‌లో హిమనద విస్ఫోటనం వల్ల రెండు జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి. లద్దాఖ్, సిక్కింలలోనూ హిమనద విచ్ఛేదాలు జరిగాయి. 2021లో నేపాల్‌లో భారీ వర్షాలకు తోడు పర్వతాలపై మంచు భారీగా కరిగివచ్చి మేలమ్చి నదిలో ఉద్ధృత వరదలకు కారణమైంది. దాంతో వేలాది ఎకరాల్లో పంటలు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. బాధితులకు కొన్నాళ్లపాటు తాగునీటికి తీవ్ర ఇక్కట్లు తప్పలేదు. హిమాలయాలు, టిబెట్ పీఠభూమిలోని మంచు అనేక జీవనదులకు మూలాధారం. ఆ నదుల పరీవాహక ప్రాంతాల్లో వంద కోట్ల మందికిపైగా ప్రజలు నివసిస్తున్నారు. భూతాపం వల్ల హిమనదాల్లోని మంచు పెద్దయెత్తున కరిగిపోతుండటం వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే, అక్కడి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లాల్సిన అగత్యం ఏర్పడుతుంది. వ్యవసాయం, వ్యాపారాలు దెబ్బతిని ఆహార ధరలు పెరిగిపోతాయి. ప్రపంచంలో బియ్యం ఉత్పత్తిలో మూడో వంతు, గోధుమ ఉత్పత్తిలో నాలుగో వంతు హిందూకుష్-హిమాలయ ప్రాంతంలోనే జరుగుతోంది. అక్కడి హిమనదాలు 2050కల్లా కుంచించుకుపోయి తాగు, సాగునీటికి కొరత ఏర్పడనుంది. అందుకనే, ఆ ప్రాంతంలో వాతావరణ మార్పులను తట్టుకుని పెరిగే పంటలను సాగుచేసేలా రైతులను ప్రోత్సహించడానికి ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) రంగంలోకి దిగింది. మధ్యాసియా, పశ్చిమాసియాల్లో ఈ తరహా పంటల సాగు కోసం 350కోట్ల డాలర్లు సమీకరించాలని లక్షిస్తోంది. 'హిమనదాల నుంచి పొలాలకు' పేరున రూపొందించిన ఈ కార్యక్రమంలో ఏడీబీతోపాటు ఐరాస హరిత వాతావరణ నిధి, స్థానిక ప్రభుత్వాలు భాగస్వాములవుతాయి. హిందూకుష్-హిమాలయాలతో పాటు భూటాన్, నేపాల్ దేశాల్లో వాతావరణ వైపరీత్యాలను తట్టుకునేలా రహదారులు, విద్యుత్కేంద్రాలు తదితర మౌలిక వసతుల నిర్మాణానికీ ఏడీబీ సాయం అందిస్తోంది.

### పరిరక్షణ సంవత్సరమిది...

భూగోళంలోని నీటి వనరుల్లో రెండు శాతం హిమనదాల్లోనే నిక్షిప్తమై ఉంది. ప్రపంచ ప్రజలకు 70శాతం తాగునీరు హిమనదాలు, పర్వతాలపై మంచు ఆచ్ఛాదన నుంచే లభిస్తోంది. భూగోళంపై సుమారు 2.75లక్షల హిమనదాలు ఉన్నాయి. 1976-2023 మధ్యకాలంలో 2.10లక్షల హిమనదాలను పరిశీలించగా- అవి 2023లోనే అత్యధికంగా మంచును కోల్పోయినట్లు తేలింది. స్విట్జర్లాండ్ హిమనదాలు 2022-23లో పది శాతం కుంచించుకుపోయాయి. వివిధ దేశాల్లోని పెద్ద హిమనదాలు 2030కల్లా కుదించుకుపోతాయనే అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో యునెస్కో, ప్రపంచ వాతావరణ సంస్థలు 2025ని అంతర్జాతీయ హిమనద పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించాయి. వాతావరణ వ్యవస్థలో హిమనదాల పాత్ర, నీటి లభ్యతపై ప్రజలందరికీ అవగాహన పెంచడానికి ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఐరాస మార్చి 21వ తేదీని ప్రపంచ హిమనద పరిరక్షణ దినోత్సవంగా పాటించాలంటోంది. మరుసటి రోజు ప్రపంచ జలదినోత్సవం. ఈ ఏడాది రెండు దినోత్సవాలను వెనువెంటనే పాటించడం ద్వారా నీటికీ, హిమనదాలకూ మధ్యనున్న అవినాభావ సంబంధాన్ని ప్రపంచానికి గుర్తుచేయాలని ఐరాస సంకల్పించింది. విధానకర్తలు, పరిశోధకులు, కార్పొరేట్ సంస్థలు, ప్రజలను హిమనద పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములను చేయడానికి ఏడాదంతా వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. పారిస్ వాతావరణ సదస్సు తీర్మానించిన ప్రకారం, భూ ఉష్ణోగ్రత పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్ దగ్గర పరిమితం చేయాల్సిన అవసరాన్ని ప్రపంచ దేశాలకు ఐరాస గుర్తుచేస్తోంది. ఈ క్రమంలోనే మే నెలలో తజికిస్థాన్‌లో అంతర్జాతీయ హిమనద సంరక్షణ మహాసభను నిర్వహించనుండటం విశేషం.

## గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకుల

# విస్తృత స్థాయి సమావేశం....

**గులాబీ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త ముందుకు రావాలి**

**గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**





శేరిలింగంపల్లి: గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వం లో సాయంత్రం 04.00 గంటలకు గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య అజెండా రాజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గులాబీ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త ముందుకు రావాలని, 25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ గొప్ప తనాన్ని అందరికి తెలియజేయాలాని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ ఏరియా మెంబర్లు, గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది

## ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే పరిపాల

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తుంది...

**కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**




కూకట్పల్లి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు శ్రీమతి సోనియా, రాహుల్ గాంధీలపై నేషనల్ హెరాల్డ్ కేసు నమోదు చేసినందుకు నిరసనగా గురువారం ఏఐసిసి పిలుపుమేరకు ఈడీ కార్యాలయం ముందు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగింది .ఈ కార్యక్రమానికి బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీనాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు స్థానికులు మూసాపేట చౌరస్తా నుంచి ఈ డి కార్యాలయానికి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని మా అగ్ర నేతలను అణగదొక్కాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు.కానీ 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎవరూ ఏమీ చేయలేరన్నారు. ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం వల్ల జరిగేది ఏమి ఉండదన్నారు.వెంటనే రాహుల్ సోనియా పై కేసులు ఎత్తివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ పాదయాత్ర...



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ మరియు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే



ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వరావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి సరఫరా చేసే

## నీటిని అక్రమంగా మోటార్లతో

**తోడుతున్నవారికి పెనాల్టీలు, మోటర్లు సీజ్..**



మధురానగర్: జలమండలి సరఫరా చేసే నీటిని అక్రమంగా మోటార్లతో తోడుతున్న వారిపై జలమండలి చేపట్టిన డ్రైవ్ పై ఎండీ అశోక్ రెడ్డి దృష్టి సారించారు. మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ ప్రారంభించిన రెండో రోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ - 6, ఎస్ ఆర్ నగర్ లోని మధురానగర్ పరిసర ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ రోజు ఎస్ ఆర్ నగర్, మధురానగర్ లో ముఖ్యంగా హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతంలో లో-ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. కొందమంది వినియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తూ పట్టుబడగా వారి మోటార్లను సీజ్ చేసి పెనాల్టీ విధించారు. ఈ నేపథ్యంలో ఎండీ అశోక్ రెడ్డి ఓ హాస్టల్ ప్రాంగణంలోకి వెళ్ళగా.. ఆ యజమాని తన నల్లాకు వ్యవసానికి వినియోగించే 2 హెచ్ పి మోటర్ తో నీటిని తోడడంతో యజమానిపై ఆగ్రహం వెలిబుచ్చారు. పది ఇళ్లకు సరిపడా నీటిని నువ్వు ఒక్కడే వాడితే మిగతా వాళ్ళు ఏమైపోవాలి ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆ హాస్టల్ కు నెలవరకు నీటిని నిలిపివేసి, ట్యాంకర్ సైతం బుక్ చెయ్యకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలన్నారు..

# వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరిచింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. మరో వైపు డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 85.78కి చేరింది. దీనికి తోడు వెనిజులా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండడంతో భారత స్టాక్స్‌పై ప్రత్యక్షంగా ప్రభావం పడే అవకాశం ఉన్నది.

# బీజేపీ అనాలోచిత నిర్ణయాలు 1948 నాటి కంటే దిగజారిన భారతీయ ఎగుమతులు










అచ్చేదిన్ తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది. స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.6 శాతం నమోదైంది. ఏడున్నర దశాబ్దాల కిందటితో పోల్చిచూస్తే దేశీయ ఎగుమతులు దారుణంగా పతనమవడం గమనార్హం. మరి, 'మేకిన్ ఇండియా ' ఆడంబరం ఏమైనట్టు? 'విశ్వగురు భారత్' ఎందుకిట్ల మారినట్టు? (స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ ) : ఎగుమతులు ఎక్కువగా ఉన్న దేశం ఆర్థికంగా పుష్టిగా ఉంటుందంటారు ఆర్థిక నిపుణులు. ఎగుమతుల విలువ పెరిగితే.. అంతర్జాతీయంగా ఆ దేశానికి పరపతి పెరుగుతుంది. దౌత్య సంబంధాలు బలపడటంతో పాటు విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి. దేశీయంగా కంపెనీల సంఖ్య పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. అయితే, ప్రధాని నరేంద్రమోదీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా వివిధ అంశాల్లో దేశ పరపతి పడిపోతూనే ఉన్నది. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో తాజాగా దేశీయ ఎగుమతుల విలువ చరిత్రలో చూడనటు వంటి స్థాయికి దిగజారింది.

ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతం

కీలక రంగాల్లో ఎగుమతులు అంతకంతకూ పడిపోతున్నాయి. పెట్రోలియం, నేత వస్త్రాలు-దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్స్, రత్నాలు-ఆభరణాలు వంటి కార్మిక శక్తి అధికంగా ఉన్న రంగాలు తీవ్ర నైరాశ్యంలోకి కూరుకుపోయాయి. గత ఫిబ్రవరిలో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 36.9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. నిరుడు ఇదే నెలతో పోలిస్తే ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతంగా రికార్డయ్యింది. ఏడాది వ్యవధిలో దేశీయ వస్తు ఎగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్ల మేర క్షీణించినట్టు తెలుస్తోంది. 1948లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2%గా నమోదవ్వగా.. 2025లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6%గానే రికార్డయ్యింది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశీయ ఎగుమతులతో పోలిస్తే.. బీజేపీ ప్రభుత్వ హయాంలో వస్తు ఎగుమతుల వాటా మరింతగా పతనమైంది.

### మేకిన్ ఇండియా.. జోకిన్ ఇండియా

దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తద్వారా ఎగుమతులను పెంచడానికంటూ 2014 సెప్టెంబర్ 25న 'మేకిన్ ఇండియా' పేరిట బీజేపీ సర్కారు ఓ ఆర్భాటపు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తయారీ రంగంలో ఏటా 12-14 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తామని, 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచి 10 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరగొట్టింది. అయితే, పదేండ్ల అనంతరం 'మేకిన్ ఇండియా' 'జోకిన్ ఇండియా'గా మారినట్టు గణాంకాలను బట్టి అర్థమవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 35,567 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) మూతబడినట్టు ఇటీవల ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం పార్లమెంట్ వేదికగా సమాధానమిచ్చింది. 2019 జూలై నాటికి దేశవ్యాప్తంగా 6.8 లక్షల కంపెనీలు మూతబడ్డట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ ఏడాది పేర్కొనడం తెలిసిందే. దీన్ని బట్టి రోజుకు సగటున దేశవ్యాప్తంగా 300 కంపెనీలు మూతబడుతున్నట్టు కార్మిక హక్కుల కార్యకర్తలు చెప్తున్నారు. మొత్తంగా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మేకిన్ ఇండియా అట్టర్‌ఫ్లాప్‌గా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఎగుమతుల వాటా ఇలా..

1947-48లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2 శాతం

2024-25లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6 శాతం

దేశీయ వస్తు ఎగుమతుల విలువ

2024 ఫిబ్రవరిలో 41.4 బిలియన్ డాలర్లు

2025 ఫిబ్రవరిలో 36.9 బిలియన్ డాలర్లు

ఏడాది వ్యవధిలో పతనం 4.5 బిలియన్ డాలర్లు

ఎగుమతులు పెరిగితే లాభమేంటి?

దేశ పరపతి పెరుగుతుంది.

అంతర్జాతీయంగా ప్రాతినిధ్యం దక్కుతుంది.

విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి.

దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

దౌత్య సంబంధాలు బలపడతాయి.

చిన్న దేశాలే బెటర్

నేత వస్త్రాలకు సంబంధించి బంగ్లాదేశ్, వియత్నాం వంటి చిన్న దేశాలు ఎగుమతుల్లో ఏటా 6 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తుంటే, మన దగ్గర వృద్ధిరేటు ఒక్క శాతం కూడా ఉండట్లేదు. వస్త్ర పరిశ్రమకు కేంద్రం ఆశించిన స్థాయిలో ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని వ్యాపారులు చెప్తున్నారు.

### ఒక్క శాతమూ దాటట్లేదు

పాదరక్షల రంగంలో ప్రపంచ వాణిజ్య విస్తరణ 5 శాతం దాకా ఉన్నది. అయితే, భారత్‌లో ఇది ఒక్క శాతం కూడా మించట్లేదు.

ఆర్థిక వ్యవస్థకు నష్టమే

కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోతే, నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లవచ్చు. అదే జరిగితే, ఆర్థిక వ్యవస్థే అల్లకల్లోలమయ్యే ప్రమాదం ఉంది.

# భారాస రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలి**

**రవీందర్ యాదవ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం**

**తెలంగాణ భవన్ లో ప్రత్యేకంగా కలిసిన రవీందర్ యాదవ్**

**ఛలో వరంగల్ కు భారీ సంఖ్యలో జనసమీకరణ**

**శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున గులాబీ దండు**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపు**



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నుంచి భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలను తీసుకురావాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ కు సూచించారు. గురువారం తెలంగాణ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నుంచి పార్టీ సభను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరిని తీసుకురావాలని సూచించారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లుగా రవీందర్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలిపారు. ఇప్పటికే పలు సమావేశాలను నిర్వహించామని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. శేరిలింగంపల్లి గులాబీ దండును చూపిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం పని చేసే పార్టీ భారాస అని, ప్రత్యేక రాష్ట్రంను సాధించి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని రవీందర్ యాదవ్ అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి నుంచి ప్రజలు తరలి రావాలన్నారు. ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ముందుండాలని ప్రత్యేకంగా రవీందర్ యాదవ్ కోరారు.

## మెట్రో ట్రైన్ టికెట్ చార్జీలు పెంచిన ఎల్ అండ్ టీ



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఎల్ అండ్ టి ఊహించని షాక్ ఇచ్చింది. మెట్రో టికెట్ ఛార్జీలను పెంచడం తప్పనిసరని సంస్థ స్పష్టం చేసింది. రూ.6500 కోట్ల భారీ నష్టాలతో సతమతమవుతున్నామని, కోవిడ్ సంక్షోభంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఎల్ అండ్ టీ వెల్లడించింది. గతంలోనూ ఛార్జీల పెంపుకు ప్రభుత్వ అనుమతి కోరామని, ఇప్పుడు మరోసారి ఈ నిర్ణయంపై దృష్టి సారించామని కంపెనీ తెలిపింది. బెంగళూరు మెట్రో ఛార్జీలు ఇటీవల 44% పెరిగిన నేపథ్యంలో, హైదరాబాద్‌లో కూడా టికెట్ ధరల పెంపు అనివార్యమని ఎల్ అండ్ టి భావిస్తోంది. ఈ నిర్ణయం ప్రయాణికుల జేబులపై తీవ్ర భారం మోపనుంది. ఛార్జీలు ఎంత పెరుగుతాయి, ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయన్నది ఇంకా తేలనప్పటికీ, ఈ ప్రకటన నగర ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com